WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి సంపుటి : 12 సంచిక : 280 ఆదివారం 08-2-2026 పేజీలు : 8 వెల : 5-00

## టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు




- క్వాంటమ్ గురించి
- అందరికన్నాముందే చర్చ
- క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి
- ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్

మిగతా 2లో


## 2047 నాటికి అభిశృద్ది చెందిన దేశంగా భారతం

వికసిత్ భారత్ బడ్జెట్ 2026 ముఖాముఖిలో కేంద్ర మంత్రి

దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు



2లో




# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

- హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం
- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసిఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

హైదరాబాద్,**నవతరం** : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని



అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్

మిగతా 2లో

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల



సిద్దిపేట,**నవతరం**
పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు

మిగతా 2లో

## ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

లోపాలను సవరించడానికే మార్పులు
పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్



మిగతా 2లో

## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే
గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం
అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస
బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు



కామారెడ్డి,**నవతరం**
కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి

మిగతా 2లో

## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



వివరాలు 2లో

## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

గజ్వేల్ ప్రచారంలో మాజీమంత్రి హరీష్ రావు



2లో



## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

మిగతా 2లో

కౌలాలంపూర్,**నవతరం**
మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు.

## ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు



అనంతపురం,ఫిబ్రవరి7): ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణి చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు. బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ది పొందారన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు.

## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి


విశాఖపట్నం,ఫిబ్రవరి 7( విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదిం చడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు.

## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు



వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు.

## మున్సిపాలిటీలన్నీమా ఖాతాలోకే




అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరి ంచారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలో తుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబో తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు,

నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

(మొదటి పేజి (తరువాయి)




హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి ,

వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు.

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

(మొదటి పేజి (తరువాయి)




ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

## టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు



అమరావతి,ఫిబ్రవరి7భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 2047 నాటికి అభిశృద్ధి చెందిన దేశంగా భారతం




విజయవాడ,ఫిబ్రవరి 7: భారతదేశాన్ని 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ 2026 రూపొందించబడిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ భారత్ బడ్జెట్ 2026' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో బడ్జెట్ విశేషాలను, ఏపీ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సాంకేతిక ముఖచిత్రాన్ని మార్చివేయడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు వేదికగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో
## అభివృద్ధి శూన్యం



సిద్దిపేట,ఫిబ్రవరి7: రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు.. చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# అంతా నా ఇష్టం

- అనుమతులతో పని లేదు
- అధికారులంటే భయం లేదు
- ఇశ్టానుసారంగా కమర్శియల్ భవన నిర్మాణం
- మొద్దునిద్రలో టౌన్ ప్లానింగ్ అధికారులు

కుత్బుల్లాపూర్, నవతరం: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చింతల్ పరిధిలోని జగద్గిరిగుట్ట లో అంతులేని అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అందినకాడికి దండుకుంటూ తమ విధులను మర్చిపోతున్న స్థానిక టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి మాత్రం తనకేమీ పట్టదన్నట్టు వ్యవహారిస్తూ... తన విధులను మర్చిపోతున్నాడు. అక్రమ నిర్మాణాలు నివారించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల... నిర్మాణదారులకు అడ్డూ అదుపూ చెప్పేవారు లేక తమ ఇష్టానుశారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. తద్వారా బల్దియా కు రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అందుకు ప్రత్యక్ష నిదర్శనం...



జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ పక్కన వెలుస్తున్న నాలుగు అంతస్థుల కమర్శియల్ భవన నిర్మాణం

జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయ ముందు వెలిసిన భారీ బహుళ అంతస్థుల భవనం, జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ పక్కనే నాలుగు అంతస్థుల కమర్శియల్ భవన నిర్మాణం... అంటూ పెదవి విరుస్తున్నారు స్థానిక ప్రజలు. సదరు అక్రమ నిర్మాణాలపై ప్రజావాణి లో ఫిర్యాదులు చేసినా, వార్తా కథనాలు ప్రచురించినా... దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తున్న స్థానిక అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులపై థర్డ్ పార్టీ విచారణ చేపట్టి, అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



13 Jan 2026 | Page 8
Source: https://epaper.navatharam.com

అక్రమ నిర్మాణాలు సక్రమం?

షిరిడీహిల్స్ రోడ్ నం.17లో పూర్తి దశలో అక్రమ నిర్మాణం

ఎవరికి వారే... యమునా తీరే...

అనుకున్నట్టుగానే అన్నీ జరిగిపోతున్నాయ్
అనుమతులు లేకుండానే
బహుళ అంతస్థులు కంప్లీట్
మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు
ఎన్ని వార్తలు రాసినా దారికి రాని టౌన్ ప్లానింగ్
అందినకాడికి దోచుకో...
అక్రమాలకు సక్రమం చెయ్
కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిలో
ప్రజావాణి ఫిర్యాదులు బుట్టదాఖలు
అక్రమ నిర్మాణాలతో
రెచ్చిపోతున్న నిర్మాణదారులు
నో టౌన్ ప్లానింగ్... నో టీజీ బీ పాస్
బల్దియా బా
పట్టించుకుంటే తప్పు... చర్యలు నిల్

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

జగద్గిరిగుట్ట లో జోరుగా రూపొందుకుంటున్న అక్రమ నిర్మాణాలు
చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
జోనల్ కమిషనర్ కల్పించుకుని చర్యలు తీసుకుంటే బాగుంటుంది

షిరిడీ హిల్స్ రోడ్ నం 18

జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు నిర్మాణం 17.11.2025 నాటి ఫోటో

కుత్బుల్లాపూర్, నవతరం: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోన్ గాజులరామారం సర్కిల్ లో నిద్రమత్తులో తూగుతున్నారు స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు. తమ విధులను గాలికొదిలేసి... అందినకాడికి దండుకుంటూ తమ విధులను మర్చిపోతున్నారు. ప్రజావాణి లో ఫిర్యాదులు, పత్రికల్లో వార్తా కథనాలు... అయినా ఇవేవీ వీరిని మార్చలేవు. పట్టణ ప్రణాళిక విభాగం నిద్రమత్తులో ఉంటే ఏం జరుగుతుందో... జగద్గిరిగుట్ట మైసమ్మ నగర్, షిరిడీ హిల్స్ లో చూస్తే తెలిసిపోతుంది. కొన్ని నెలలుగా ఇక్కడి అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు ప్రజావాణి, ఆన్లైన్ లో ఫిర్యాదులు చేస్తున్నా... దున్నపోతుమీద వానపడ్డట్టు వ్యవహరిస్తున్నారు ఇక్కడి కొందరు లంచగొండి అధికారులు. చివరికి వార్తా పత్రికల్లో కూడా కథనాలు ప్రచురించినా తమ మొద్దు నిద్రను వీడటం లేదు. చివరికి అక్రమ నిర్మాణాలు సక్రమం చేసే దిశగా వీరు వేసిన అడుగులు ఫలించాయనే చెప్పాలి. నిర్మాణం మొదటి దశ నుండి స్థానికులు ఫిర్యాదులు చేసినా చివరికి నాలుగు, అయిదు, ఆరు అంతస్థుల అక్రమ నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. ప్రధానంగా అంజయ్య నగర్ (మైసమ్మ నగర్ 'ఎ' బ్లాక్)... జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు శీను నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవన నిర్మాణం, షిరిడీ హిల్స్ రోడ్ నంబర్ 18, రోడ్ నంబర్ 17 – పిండిగర్ల్స్ పక్కనే చివరి దశకు చేరుకున్న రెండు బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు. ఫిర్యాదులు, వార్తలు ఏవీ ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులకు మార్చలేవు. అందుకే కాబోలు అక్రమ నిర్మాణదారులు తమ సత్తా చూపిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్న ఇక్కడి అక్రమ నిర్మాణాలు కూల్చి, నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులే నోటీసుల పేరుతో కాలాయాపన చేస్తుంటే... నిర్మాణదారులు మాత్రం ఖాళీగా కూర్చుంటారా... వారిపని వారు చేసుకుపోతున్నారు అంటూ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రజలు. అక్రమ నిర్మాణాలు నివారించాల్సిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ అండ్ డెమోలిషన్ స్క్వాడ్ ఎక్కడ పోయిందో ఎవరికీ తెలియడం లేదు. కనీసం హైడ్రా కమిషనర్ చర్యలు తీసుకుంటారా...? అంటే అదీ అర్థం కావడం లేదు. ఇకనైనా బల్దియా కమిషనర్ చొరవ తీసుకుని జగద్గిరిగుట్ట పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని, అవినీతికి పాల్పడుతూ... తమ విధులను మర్చిపోయిన స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని

మైసమ్మ నగర్ 'ఎ' బ్లాక్ రోడ్ నంబర్ 3 లో వెలిసిన అక్రమ నిర్మాణం

జగద్గిరిగుట్ట, షిరిడీ హిల్స్ రోడ్ నంబర్ 18లో వెలుస్తున్న అక్రమ నిర్మాణం

శీను నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై స్థానికుల ఫిర్యాదు




జగద్గిరిగుట్ట వాటరవర్క్స్ కార్యాలయం ముందు వెలుస్తున్న భారీ అక్రమ నిర్మాణం



జగద్గిరిగుట్ట, శ్రీనివాస్ నగర్ చివరిబస్టాప్ పక్కనే ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెలుస్తున్న జీరో పర్మిషన్ భవన నిర్మాణం

# అధికారుల నిర్లక్ష్యం వల్ల చిరువ్యాపారులకు అన్యాయం

- నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదు, ఫ్యూడల్ వ్యవస్థ లేదు
- ఇక్కడ ప్రజాస్వామ్యం నడుస్తున్నది.
- రాజ్యాంగ పరిధిలోని పని చేయాలి
- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి
- పాలభిందెల శ్రీనివాస్



కుత్బుల్లాపూర్, నవతరం: ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద అమ్ముకునే చిరువ్యాపారులకు అన్యాయం చేయకుండా అలాగే అంబీర్ చెరువు అభివృద్ధి చేయాలని, అలాగే హైడ్రా కమిషనర్ ఎవ్వరితో మేము మాట్లాడాము అని అన్నారు అని కొంతమంది అంటుంటే విన్నాను అని ఒకవేళ ఆలా అంటే ఆది ప్రజాస్వామ్యం కాదు, నిజాంపేట్ సర్కిల్ రాజరికం కాదు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ రాజు కాదు అని ఇది ప్రజాస్వామ్యం కనుక ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రగతి నగర్ అంబీర్ చెరువులో గుర్రపు డెక్కలు పెరుగుతున్నాయి, దాని వల్ల దోమల బెడద అధికామౌతుందని, మొట్ట మొదట భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన తరువాత అందరు నిరసనలు చేయడం ప్రారంభించారు అని అన్నారు. అలాగే బీఆరెస్ ప్రభుత్వం సమయంలో నిజాంపేట్ బండారు లే ఔట్ మునిగినప్పుడు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అంబీర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తాను అని చెప్పారు. అలాగే మూడు సార్లు గెలిచి ఎమ్మెల్యే వివేక్ కొంత మున్సిపల్ ఫండ్ పెట్టారు. ఆది టెండర్లకు జోబు నిండడానికి ఉపయోగపడింది. కానీ మినీ ట్యాంక్ బండ్ కాలేదు అని అన్నారు. అలాగే వారి ప్రభుత్వంలో చోటా మోటా లీడర్ల చిరు వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసుకునే వారు అని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత మంది చోటా లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంచార్జ్ కోలన్ హనుమంతు రెడ్డి పేరు చెప్పి వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు.అని అన్నారు. ఆది చూసిన బీఆరెస్ లీడర్లు అంబీర్ చెరువును అడ్డం పెట్టుకొని అధికారులకు చిరు వ్యాపారుల పై పిర్యాదు చేస్తున్నారు అని అన్నారు. అంబీర్ చెరువుతో పాటు తుర్క చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట, బాచుపల్లి మండల పరిధిలోని అని చెరువులు కుంటలు కాపాడి అభివృద్ధి చేయాలనీ హైడ్రా కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ కొంత మంది వ్యక్తులు మేమే అభివృద్ధి చేస్తున్నాము అని కాలర్ ఎగరవేస్తున్నారు అని, ఒక వ్యక్తి చేస్తే ఏ పని కాదు అని అందరూ కలిసి చేస్తేనే అభివృద్ధి అవుతుంది అని అన్నారు. మా డిమాండ్ ఏంటి అంటే అంబీర్ చెరువు కబ్జా కాకుండా కాపాడి, అభివృద్ధి చేయాలి. అలాగే రెక్కాడితే గాని డొక్కాడని చిరు వ్యాపారుల పొట్ట కొట్టకుండా వారికీ ప్రత్యన్యాయం సదుపాయాలు ఏర్పాటు చేసిన తరువాత వారిని అంబీర్ చెరువు నుండి ఖాళీ చేయించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన గోపి ఐఏఎస్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కోసం కొంత స్థలాన్ని కావాలని బాచుపల్లి మండల తహసీల్దార్ కీ ఒక లెటర్ పెడితే నిజాంపేట్ సర్వే నెంబర్ 87లోని స్థలాన్ని ఇచ్చారు. దానికీ ఫెన్సింగ్ వేస్తుంటే నిజాంపేట్ స్థానిక ఎస్సీలు అట్టి స్థలం మాది అని కోర్టులో కేసు నడుస్తుంది అని చెప్పగా అట్టి స్థలంలో మార్కెట్ నిర్మాణ పని ఆపివేయడం జరిగింది. అని గుర్తు చేశారు. ఇప్పుడు అదే స్థలం చేపలు అమ్మే వారికీ చూపిస్తున్నారు. ఇప్పుడు అధికారులు చూపెడుతున్న స్థలం గతంలో వెజ్ మార్కెట్ కు కేటాయించింది. దాని ఎదురుగా వున్న స్థలం నాన్ వెజ్ మార్కెట్కు కేటాయించిన్న స్థలం. అందులో చాలా కాలంగా అసాంఘిక కార్యక్రమలు అంటే మందు అమ్మే బెల్టు షాప్ నడిపిస్తున్నారు అని నిజాంపేట్లో అందరికి తెలిసిన విషయమే అయినా
అధికారులు పట్టించుకోరు అని అన్నారు. ఇక్కడ అధికారుల పరిస్థితి ఎలా ఉంది అంటే తెలంగాణాలో ఒక సామెత ఉంది. చాటల తౌడు పోసి కుక్కలకి కొట్లాట పెట్టినట్లు ఉంది. అని అన్నారు. కనుక వెంటనే చిరు వ్యాపారులకు న్యాయం చేయాలనీ లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చేస్తాము అని హేచ్చరించారు. ఒక ప్రకటనలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు.

# బైక్ కొనివ్వలేదని తండ్రిని హతమార్చిన కొడుకు



మెదక్ జిల్లా, ఫిబ్రవరి 7,నవతరం:
మెదక్ జిల్లా, రేగోడ్ మండల కేంద్రంలో కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న షకీర్(51) అనే వ్యక్తి గత కొంత కాలంగా తనకు బైక్ కొనివ్వాలని, భూమి అమ్మి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను వేధిస్తున్న షకీర్ కొడుకు మొహమ్మద్ హుస్సేన్, నెల రోజుల క్రితం డబ్బులు ఇవ్వడంలేదని తండ్రిపై దాడి చేయగా, ఇద్దరి మధ్య రాజీ కుదిర్చిన గ్రామ పెద్దలు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న తండ్రిని,
బయటికి లాక్కొచ్చి కొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యి అక్కడికక్కడే మృతిచెందిన షకీర్. ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# సాయి లత మోడల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన







కుత్బుల్లాపూర్, నవతరం: షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లోని సాయి లత మోడల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిభిరానికి విశేష స్పందన లభించింది. సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. జనరల్, గుండె, కంటి, దంత, స్త్రీ వైద్య నిపుణులతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలను చేశారు. వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేపడతామని వైద్య నిపుణులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన రావడం సంతోషంగా ఉందని లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాము ఎప్పుడు ముందుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాయి లతా మోడల్ పాఠశాల కరస్పాండెంట్ అర్చన, ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ దయాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సిహెచ్ నరసింహులు గౌడ్, భాష, సంజయ్ గాంధీనగర్ బస్తీ నాయకులు లక్ష్మీనారాయణ, రాజలింగం, భద్రప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యవర్తి పై వడ్డీ వేటు..

## సాయం చేయబోతే సంకెళ్లయ్యాయి




- స్నేహితుడి కోసం అప్పు ఇప్పించి ప్రాణ సంకటంలో పడ్డ యువకుడు
- వడ్డీ వ్యాపారుల అరాచకం
- పరువు తీస్తామంటూ మధ్యవర్తికి బెదిరింపులు
- పది వేల అప్పుకు నెలకు మూడు వేల వడ్డీయా?
- అప్పు ఇచ్చేటప్పుడు ' అన్న ' వడ్డీ అడిగేటప్పుడు ' యముడు'
- పరువు పోతుందని బాధితుల ఆవేదన
- ఖాకీలారా కాపాడండి




ఖమ్మం భద్రాద్రి జిల్లా (నవతరం ప్రతినిధి): వడ్లగూడెం గ్రామంలో వడ్డీ వ్యాపారం పేరుతో సామాన్యుల రక్తం తాగుతున్నారు. ఏదైనా అవసరం వచ్చి పదివేలు అప్పు తీసుకుంటే, నెలకు మూడు వేల రూపాయల వడ్డీ కట్టాలని వేధిస్తున్నారు. ఒకవేళ లేదని చెబితే చాలు.. ఫోన్లలో నోటికొచ్చినట్లు బూతులు తిడుతూ, "నీ ఇంటికి వస్తాం.. పదిమందిలో నీ పరువు తీస్తాం..ఏం చేసుకుంటావో చేసుకో అంటున్నారు. అశ్వరావుపేట మండలానికి చెందిన తన స్నేహితుడి ఆర్థిక ఇబ్బందులు చూడలేక, తనకు తెలిసిన వారి వద్ద అప్పు ఇప్పించి, ఇప్పుడు వడ్డీ వ్యాపారుల వేధింపుల మధ్య నలిగిపోతున్నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామానికి చెందిన ఓ యువకుడు. ఒకరికి సహాయం చేయాలనుకోవడం తప్పు కాలేదు కానీ ఆ సహాయమే ఇప్పుడు నా పాలిట శాపం అయింది. అంటూ వడ్లగూడెం గ్రామానికి చెందిన ఆ బాధితుడు కన్నీరు పెడుతున్నాడు.

### అసలేం జరిగిందంటే?

వడ్ల గూడెం గ్రామానికి చెందిన బాధితుడు అశ్వరావుపేటలోని తన స్నేహితుడి కోసం ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి తలా పది వేల రూపాయల చొప్పున అప్పు ఇప్పించాడు. అప్పు ఇచ్చే సమయంలో వడ్డీ వ్యాపారులు విధించిన కఠిన షరతులు, ఆ తర్వాత అవి అంతటి దారుణమైన వడ్డీ రేట్లకు (పది రోజులకు వెయ్యి రూపాయలు) దారితీస్తాయని ఆ మధ్యవర్తి ఊహించలేదు.

### మధ్యవర్తి పైనే ఒత్తిడి

అప్పు తీసుకున్న వ్యక్తి చెల్లింపుల్లో జాప్యం చేస్తుండటంతో వడ్డీ వ్యాపారులు మధ్యవర్తిగా ఉన్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్నారు. "నువ్వే కదా ఇప్పించావు.. నువ్వే కట్టాలి.."అంటూ ఫోన్లలో అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. సమాజంలో మంచి పేరు ఉన్న ఆ వ్యక్తిని "నీ ఇంటికి వస్తాం.." నీ పరువు తీస్తాం.." అంటూ భయాందోళనలకు గురి చేస్తున్నారు. స్నేహితుడిని అడుగుదామంటే అతని పరిస్థితి బాగోలేదని, అప్పు ఇచ్చిన వారు తనకు తెలిసిన వారే కావడంతో పరువు పోతుందని ఆ వ్యక్తి లోలోన నలిగిపోతున్నాడు.

### అక్రమ వడ్డీల మాయాజాలం

నిజానికి చట్టబద్ధమైన వడ్డీ కంటే పది రెట్లు అదనంగా వసూలు చేయడం అక్రమం. అప్పు తీసుకున్న వ్యక్తి అసలు కంటే వడ్డీనే ఎక్కువ కట్టే పరిస్థితి ఏర్పడింది. మధ్యలో ఉన్న వ్యక్తికి ఇదంతా అక్రమ వ్యాపారం అని తెలియకపోయినా, ఇప్పుడు తెలిసిన తర్వాత ఏం చేయాలో పాలు పోక మానసిక ఒత్తిడికి లోనవుతున్నాడు. స్నేహానికి బాధ్యతకు మధ్య నలిగిపోతూ"చనిపోవాలా.. బతకాలా..? అనే స్థితికి చేరుకున్నాడు.




### అధికారులకు విన్నపం

వడ్లగూడెం మరియు అశ్వరావుపేట పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ వడ్డీ వ్యాపారాలు చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు. మధ్యవర్తులను బాధితులను ఫోన్ల ద్వారా వేధిస్తున్నవారి నెంబర్లను ట్రాక్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరుతున్నారు.


### బాధితులకు విజ్ఞప్తి

అధిక వడ్డీలు అడగడం, ఫోన్లో వేధించడం చట్టరీత్యా నేరం. భయపడి ప్రాణాలు తీసుకోవద్దు. పోలీసులను ఆశ్రయించండి.

### ఆ వ్యక్తికి చిన్న సలహా

సహాయం చేయబోయి ఇబ్బందుల్లో పడ్డ ఆ వ్యక్తికి మీరు ఇలా చెప్పవచ్చు, అలాగే పోలీసులకు కూడా సమాచారం ఇలా ఇవ్వవచ్చు "మేము అసలు కడతాము, కానీ ఈ అక్రమ వడ్డీలు కట్టలేము"అని తెగేసి చెప్పి వేధింపులు ఆగకపోతే పోలీసుల)(100) కి ఫిర్యాదు చేయమనండి. వడ్డీ వ్యాపారులు ఫోన్లో మాట్లాడే బూతులు బెదిరింపులను రికార్డు చేయమనండి. అవి చట్టపరంగా ఆయుధాలు అవుతాయి.

అప్పు తీసుకున్న వ్యక్తితో కూర్చొని సమస్య తీవ్రతను వివరించి ఏదో ఒక విధంగా అసలు చెల్లించే ఏర్పాటు చేయమనండి. అప్పు తీసుకున్న వారు తమ అవసరాల కోసం తీసుకున్నారా లేక ప్రాణాపాయ స్థితిలో తీసుకున్నారా అన్న విచక్షణ లేకుండా ఈ ' వడ్డీ గద్దలు' విరుచుకుపడుతున్నా ఫోన్ కాల్స్ ద్వారా రాజ్యంలో వేధిస్తూ బాధ్యతలను ఆత్మహత్యల దిశగా ప్రేరేపిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వడ్డీ వ్యాపారుల నియంత్రణ చట్ట ప్రకారం.. అనుమతి లేకుండా వట్టి వ్యాపారం చేయడం అధిక వడ్డీలు వసూలు చేయడం బాధితులను వేధించడం నేరం. వడ్ల గూడెం గ్రామంలో సాగుతున్న ఈ దారుణమైన వడ్డీ దోపిడీపై జిల్లా ఉన్నతాధికారులు దమ్మపేట పోలీసులు తక్షణమే స్పందించాలి. గ్రామంలో విచారణ చేపట్టి అమాయకులను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ నరకయాతన నుండి తమరు కాపాడాలని బాధ్యతలు వేడుకుంటున్నారు.




# అశ్వారావుపేటలో పొలిటికల్ డ్రామా

## స్వార్థ రాజకీయాల కోసమే 'కుటుంబ' వ్యూహాలు!

ఖమ్మం భద్రాద్రి జిల్లా నవతరం ప్రతినిధి

అశ్వారావుపేట: గత ముప్పై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నామని చెప్పుకుంటున్న నేతలు, నేడు నైతిక విలువలను గాలికొదిలేసి కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నారని స్పష్టమవుతోంది. ఇటీవల పత్రికా ముఖంగా వెలువడిన కథనాలు చూస్తుంటే, ప్రజల సంక్షేమం కంటే తమ కుటుంబ ఆధిపత్యమే ముఖ్యం అన్నట్లుగా అధికార పార్టీ నేతల తీరు కనిపిస్తోంది.

**అభివృద్ధి శూన్యం.. ఆరోపణలు మాత్రం అపారం!**

నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసి, గతంలో జరిగిన పొరపాట్లు అంటూ పాత విషయాలను తవ్వుతూ కాలయాపన చేయడం విడ్డూరంగా ఉంది. 30 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకుంటున్న వారు, ఈ ప్రాంతానికి చేసిన శాశ్వత అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కేవలం ఎన్నికల వేళ సానుభూతి కోసమే భార్యాభర్తలు ఇద్దరూ రాజకీయ క్షేత్రంలోకి రావడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటో ఓటర్లు గమనిస్తూనే ఉన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ సూటి ప్రశ్నలు:**

కుటుంబ పాలన కాదా?: గతంలో ఇతర పార్టీలపై కుటుంబ పాలన అంటూ విమర్శలు చేసిన వారు, ఇప్పుడు ఒకే ఇంట్లో ఇద్దరు పదవుల కోసం పోటీ పడటం ఏ రకమైన ప్రజాస్వామ్యం? ఇది నియోజకవర్గ కార్యకర్తలను, ఇతర నాయకులను అవమానించడం కాదా?

అక్రమార్కుల అండ ఎవరికి?:




వార్తల్లో పేర్కొన్నట్లుగా అక్రమార్కులు కొమ్ముకాస్తున్నది ఎవరికి? నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాఫియా, ఇతర అక్రమ వ్యాపారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న నేతలు ఎవరు?పదేళ్ల అభివృద్ధిని మరిచారా?: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అశ్వారావుపేటలో జరిగిన అభివృద్ధిని, రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలను విస్మరించి, కేవలం ఆరోపణలతో రాజకీయం చేయడం సిగ్గుచేటు.

**అశ్వారావుపేట గడ్డ.. బిఆర్ఎస్ అడ్డా!**

ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఎన్నికల ముందు వచ్చే గాలి మాటలను నమ్మే స్థితిలో అశ్వారావుపేట ఓటర్లు లేరు. అధికారం కోసం ఆరాటపడే వ్యక్తులకు, నిరంతరం ప్రజల కోసం పనిచేసే బిఆర్ఎస్ శ్రేణులకు మధ్య జరగబోయే ఈ పోరులో ధర్మమే గెలుస్తుంది. అక్రమ సంపాదన, అబద్ధపు ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలనుకునే నేతలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

# డిప్రెషన్ కారణంగా విజయశాంతి ఆత్మహత్య

## విచారణలో తేల్చిన పోలీసులు

## యూట్యూబర్ల అసత్య కథనాలపై మండిపడ్డ సోదరుడు

హైదరాబాద్,ఫిబ్రవరి విజయశాంతి రెడ్డి, తన ఇద్దరు పిల్లల ఆత్మహత్య కేసులో అసలు నిజాన్ని బయటపెట్టారు పోలీసులు. డిప్రెషన్ కారణంగానే విజయ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. తల్లి మాటను తూచా తప్పకుండా పాటించే పిల్లలు.. ఆమెతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఉండడం వల్ల ఆమె తీవ్ర ఒత్తిడికి లోనయ్యిందని తేల్చారు. ఆమె ఫోన్ కాల్స్ ఆధారంగా విచారణ చేసి, ఈ నిర్ణయానికి వచ్చారు. తెలంగాణలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయశాంతి రెడ్డి ఆత్మహత్య కేసు స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. ఈ కేసుపై మృతురాలి సోదరుడు చిరంజీవి రెడ్డి స్పందించారు. యూట్యూబ్ ఛానల్స్ తమ ఇష్టానుసారంగా థంబ్‌నెయిల్స్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరి మరణానికి తాము కారణం కాదని, కుటుంబ సభ్యులంతా ప్రేమతో ఉండేవారమని ఆయన వివరించారు.మా చెల్లి మరణానికి మేము ఎలా కారణం అవుతాం? మేము.. మా చెల్లి విజయను, వారి పిల్లలను ఎంతో ప్రేమగా చూసుకునే వాళ్లం. అల్లుడు, కోడలు నా చేతుల మీదుగా పెరిగారు. మాకు ఎలాంటి రహస్యాలూ లేవు. నా తల్లికి, నాకు ఏదో రహస్యం తెలుసని ప్రచారం చేయడం సరికాదు' అని ఆయన అన్నారు. తమ కుటుంబంపై తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న కొన్ని ఛానల్స్‌పై పరువు నష్టం దావా వేస్తామని చిరంజీవి రెడ్డి హెచ్చరించారు. మమ్మల్ని మానసికంగా బాధపెట్టే విధంగా వార్తలు ప్రసారం చేస్తున్నాయని, ఇలాంటి ఛానల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మాజానికి మేలుచేసే వార్తలు ఎన్నో ఉన్నాయని, అలాంటి వాటిని ప్రచురించాలని విజయశాంతి రెడ్డి సోదరుడు సూచించారు. బాధలో ఉన్న తామూ భాదితులమేనన్నారు. ఒక ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇవ్వకపోవడంతో కక్షపూరితంగా తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో వార్తలు ప్రచురిస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీస్ విచారణకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని, పోలీసులు ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేస్తున్నారని చిరంజీవి రెడ్డి తెలిపారు.కాగా...





## పోరాడి ఓడిన నెదర్లాండ్స్..

ఉత్కంఠ పోరులో పాక్ విజయం !

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా కొలంబోలో నెదర్లాండ్స్‌తో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి మరో మూడు బంతులు మిగిలి ఉండగానే ఛేదించేసింది. చివరి రెండో ఓవర్లో 29 పరుగుల చేయాల్సి ఉండగా.. ఫహీమ్ అష్రఫ్ (23; 3 సిక్సులు, 2 ఫోర్లు) అద్భుతంగా బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించాడు. దాదాపు మ్యాచ్ చేజారిపోయిందని అనుకున్న సమయంలో ఫహీమ్ జట్టును కాపాడాడు. ఓపెనర్లు ఫర్హాన్ (47; 2 సిక్సులు, 4 ఫోర్లు), సెయిమ్ ఆయూబ్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. అలీ అఘా (12), బాబర్ ఆజమ్ (15), ఉస్మాన్ ఖాన్ (0), షదాబ్ ఖాన్ (8), మహమ్మద్ నవాజ్ (6).. ఇలా బ్యాటింగ్ లైనప్ అంతా పెవీలియన్ కు క్యూ కట్టారు. కానీ చివర్లో ఫహీమ్ చెలరేగడంతో పాక్ లక్ష్యాన్ని ఫినిష్ చేసింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, మీకరిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. వాన్ డెన్ మర్వే, వాన్ బీక్, కెలీ క్లెయిన్ చెరో వికెట్ పడగొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 147 పరుగులకే కుప్పకూల్చారు. పవర్ ప్లే ముగిసేసరికి డచ్ జట్టు 50/2 స్కోరుతో ఇన్నింగ్స్ ధాటిగానే ఆరంభించింది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37), బాస్ డి లీడ్ (30) బాధ్యతగా ఆడి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించారు. 12.1 ఓవర్లలో ఆ జట్టు 100 పరుగుల మైలురాయిని దాటింది. అయితే ఆ తర్వాత పాక్ బౌలర్లు పట్టు బిగించారు. సల్మాన్ మిర్జా 24 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. సైమ్ అయూబ్, మహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు

. ముఖ్యంగా చివరి ఓవర్లలో డచ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. 105/3 స్థితి నుంచి ఆ జట్టు ఒక్కసారిగా తడబడి 129/7 స్కోరుకు పడిపోయింది. చివరకు 19.5 ఓవర్లలో 147 పరుగులకు నెదర్లాండ్స్ ఆలౌట్ అయ్యింది.



## పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. పసికూన నెదర్లాండ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అతి కష్టం మీద పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్ అందర్నీ ఆశ్చర్యపరిచింది. పాకిస్థాన్ ఫీల్డింగ్ అనగానే.. ఒకే క్యాచ్ కోసం ఇద్దరు ఫీల్డర్లు పరుగెత్తి వదిలేయడం, క్యాచ్ పట్టుకొని ఒకర్ని ఒకరు ఢీకొట్టుకోవడం, బంతిని బౌండరీ లైన్‌లోకి తన్నడం వంటివి గుర్తొస్తాయి. తరాలు మారినా.. ఆటగాళ్లు మారినా పాకిస్థాన్ జట్టు ఫీల్డింగ్ మాత్రం మారలేదనే అప్రతిష్ట ఆ జట్టుకు ఉంది. అలాంటిది నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో పాకిస్థాన్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఆకట్టుకుంది.నెదర్లండ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా మహమ్మద్ నవాజ్ వేసిన నాలుగో ఓవర్‌లో.. డచ్ ఓపెనర్ మైఖేల్ లెవిట్ లాఫ్టెడ్ డ్రైవ్ షాట్ ఆడాడు. అతని షాట్ ధాటికి బంతి లాంగాఫ్ దిశగా దూసుకెళ్లింది. ఆ దిశలో ఫీల్డింగ్ చేస్తున్న బాబర్ ఆజామ్ పరుగెత్తి అద్భుతంగా గాల్లోకి ఎగిరి బంతిని అందుకున్నాడు. సమన్వయం కోల్పోయిన అతను వెంటనే బంతిని బౌండరీ లోపలికి విసిరేయగా.. మిడాన్ నుంచి అతన్ని అనుసరిస్తూ వచ్చిన షాహిన్ అఫ్రిది క్యాచ్ అందుకున్నాడు. దాంతో మైఖేల్ లెవిట్ నిరాశగా పెవిలియన్ చేరాడు. చెత్త ఫీల్డింగ్‌తో సునాయస క్యాచ్‌లు వదిలేసి నవ్వుల పాలయ్యే పాకిస్థాన్ జట్టుకు ఈ క్యాచ్ వన్నె తెచ్చిపెట్టింది..కొన్ని నెలల క్రితం ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత ఫీల్డర్లు నెహాల్ వధేరా, నమన్ ధీర్ ఈ తరహా క్యాచ్‌తోనే పాకిస్థాన్ షహీన్స్ బ్యాటర్ మాజ్ సదాఖత్‌ను ఔట్ చేశారు.

# పాక్ జట్టుపై దారుణంగా ట్రోలింగ్



ప్రపంచంలోని 14వ ర్యాంక్ జట్టు నెదర్లాండ్స్ మాజీ ఛాంపియన్ పాకిస్తాన్‌ను దాదాపు ఓడించినంత పని చేసింది. 2026 ა20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ చివరి ఓవర్లలో అతికష్టమ్మీద నెగ్గింది. ఫహీమ్ అష్రఫ్ 19వ ఓవర్లో 24 పరుగులు సాధించడంతో పాక్ పరువు నిలిచింది. పాకిస్తాన్ జట్టు పొట్టి ప్రపంచ కప్ తొలి మ్యాచులో ర్యాంకింగ్‌లో చాలా కింద ఉన్న నెదర్లాండ్స్‌తో అతికష్టం మీద నెగ్గడంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. బాబర్ ఆజం ఫ్లాప్ షో, పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా కూడా రాణించలేదు. ఫహీమ్ అష్రఫ్ చివర్లో రాణించకపోతే అంతర్జాతీయ వేదిక మీద ఎక్స్‌ట్రాలు చేసిన పాక్ పరువు పోయేదే. అష్రఫ్ చివరి ఓవర్లలో 11 బంతుల్లో 29 పరుగులు చేయడంతో నెదర్లాండ్స్ మీద పాక్ విజయం సాధించింది. ఒక సోషల్ మీడియా యూజర్ ఇలా పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఎందుకు టీమ్ ఇండియాతో ఆడదో ఇప్పుడు అర్థమైంది. నెదర్లాండ్స్‌తో ఇలా ఉంటే, భారత్‌తో ఆడితే ఏమవుతుందో అని... పాకిస్తాన్ జట్టును చిన్న జట్టు దాదాపు బట్టలూడదీసినంత పని చేసిందన్నాడు. పాక్ తాజా ప్రదర్శన ఈ ა20 ప్రపంచ కప్ నెగ్గడం పాకిస్తాన్‌కు అంత తేలిక కాదని స్పష్టం చేసింది. మహ్మద్ కైఫ్ కామెంటరీ సమయంలో పాకిస్తాన్‌ను ట్రోల్ చేశారని ఒక భారత అభిమాని పేర్కొన్నాడు.హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించింది. ఫహీమ్ అష్రఫ్ రాణించి తృటిలో ఓటమిని తప్పించాడు. లేకుంటే పాకిస్తాన్ ა20 ప్రపంచ కప్‌లో భారీ ఓటమిని చవిచూసేది. కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఛేజింగ్ అంత తేలిక కాలేదు. చివరి ఓవర్‌లో 3 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది.నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్, బాస్ డి లీడే 37 పరుగులు, 30 పరుగులు చేశారు. మైఖేల్ లెవిట్ 24, కాలిన్ అకెర్మాన్ 20 పరుగులు చేశారు. పాకిస్తాన్‌కు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. స్వల్ప టార్గెట్ ఛేదించడంలో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 47 పరుగులు చేశాడు. సామ్ అయూబ్ 13 పరుగులు, కెప్టెన్ సల్మాన్ అఘా 12, బాబర్ అజామ్ 15 పరుగులకే ఔటయ్యారు.ఒక ??దశలో పాకిస్తాన్ 2 వికెట్లకు 98 పరుగులు చేసి 58 బంతుల్లో 50 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. కానీ ఆ తర్వాత, వికెట్ల పతనం ప్రారంభమైంది, ముఖ్యంగా పాల్ వాన్ మీకెరెన్ పాకిస్తాన్ బ్యాటర్లను దెబ్బతీశాడు. పాక్ 100 పరుగులు చేసేలోపే జట్టులో సగం మంది పెవిలియన్‌కు చేరారు. స్కోరు 114 పరుగులకు చేరుకునేలోగా ఆల్ రౌండర్లు, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ తమ వికెట్లను కోల్పోయారు. 114 పరుగులకే పాకిస్తాన్ 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచుకు చేరింది. ఫహీం అష్రఫ్ చిరవ్లో 11 బంతుల్లో 29 పరుగులతో రాణించడంతో పాకిస్తాన్ పెద్ద ఓటమిని తప్పించుకుంది

# భారత్‌తో మ్యాచ్‌కు పీసీబీ గ్రీన్ సిగ్నల్ ?



టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన మజా ఇచ్చే భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై నీలినీడలు తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ భారత్‌తో ఆడేది లేదు అంటూ భీష్మించుకు కూర్చున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు మెత్తబడింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగాల్సిన ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌పై తమ పంతాన్ని వీడి, యూ-టర్న్ తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. శ్రీలంక క్రికెట్ బోర్డు విజ్ఞప్తి మేరకు, భారత్‌తో తలపడే అంశంపై తమ ప్రభుత్వంతో మాట్లాడతామని పీసీబీ ప్రకటించింది.పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం తన గ్రూప్ మ్యాచ్‌లను కొలంబో, పల్లెకెలె వేదికగా ఆడుతోంది. అయితే భారత దేశంతో క్రికెట్ ఆడేందుకు పాక్ ప్రభుత్వం మొదట నిరాకరించింది. దీనివల్ల ఫిబ్రవరి 15న జరగాల్సిన అతిపెద్ద మ్యాచ్ క్యాన్సల్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు శమ్మి సిల్వా నేరుగా పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీకి ఈమెయిల్ పంపారు. భారత్-పాక్ మ్యాచ్ జరగకపోతే శ్రీలంక క్రికెట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, టికెట్ల ఆదాయం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీలంకకు ప్రస్తుతం ఆర్థికంగా పాక్ మద్దతు అవసరమని బతిమిలాడటంతో పాక్ బోర్డు దిగివచ్చింది.భారత్-పాకిస్తాన్ మ్యాచ్ అంటేనే ఐసీసీకి, బ్రాడ్‌కాస్టర్లకు కాసుల వర్షం. ఈ మ్యాచ్ రద్దయితే కోట్లాది రూపాయల రెవెన్యూ నష్టం జరుగుతుంది. శ్రీలంక క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తిని కాదనలేక, పీసీబీ చీఫ్ ఈ విషయాన్ని తమ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇప్పటికే తమ జట్టును టోర్నీ కోసం శ్రీలంక పంపినప్పటికీ, కేవలం భారత్‌తో ఆడేందుకు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు శ్రీలంక బోర్డు విన్నపంతో పాక్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం.వ ౧రోవైపు, టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ తన ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది. శనివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించి బోణీ కొట్టింది.

# స్కాట్లాండ్?పై వెస్టిండీస్?? విజయం



కోల్‌కతాలో జరిగిన టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్?పై 35 పరుగుల తేడాతో వెస్టిండీస్? విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ ఆటలో తడబడి 147 (18.5 ఓవర్లు) పరుగులకే ఆలౌటైంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ పోరులో వెస్టిండీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్‌లో షిమ్రాన్ హెట్మెయర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, అనంతరం బౌలింగ్‌లో రోమారియో షెపర్డ్ హ్యాట్రిక్‌తో స్కాట్లాండ్‌ను కుప్పకూల్చాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 36 బంతుల్లో 64 పరుగులతో (6 సిక్సర్లు, 2 ఫోర్లు) విరుచుకుపడగా, బ్రాండన్ కింగ్ (35), షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ (26) కీలక పరుగులు జోడించారు. ముఖ్యంగా హెట్మెయర్ కేవలం 22 బంతుల్లోనే అర్ధశతకం బాది, టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ తరపున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డును నెలకొల్పాడు. 183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ జట్టులో కెప్టెన్ రిచీ బెరింగ్టన్ (42), టామ్ బ్రూస్ (35) పోరాడినప్పటికీ, మిగతా వారు విఫలమయ్యారు. 17వ ఓవర్లో రోమారియో షెపర్డ్ వరుసగా మాథ్యూ క్రాస్, మైఖేల్ లీస్క్, ఆలివర్ డేవిడ్సన్‌లను ఔట్? చేసి హ్యాట్రిక్ సాధించాడు. అదే ఓవర్లో మరో వికెట్ కూడా తీసి మొత్తం 5 వికెట్లతో (5/20) స్కాట్లాండ్ నడ్డి విరిచాడు. దీనితో స్కాట్లాండ్ 18.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. జేసన్ హోల్డర్ 3 వికెట్లు పడగొట్టి, వెస్టిండీస్ తరపున 100 టీ20 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్న



షిమ్రాన్ హెట్మెయర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ విజయంతో వెస్టిండీస్ గ్రూప్-సి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లి, సూపర్-8 దిశగా బలమైన అడుగు వేసింది.

## సంపాదకీయం

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీపే ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషఙగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ,
పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు.

కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు

- మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు ఆగ్నికి ఆహుతి
- సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 7 హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి




సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ఎ÷-లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు. హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు

హైదరాబాద్,ఫిబ్రవరి 7(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ఃగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో




లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

## ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి
ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

తిరుపతి,ఫిబ్రవరి7
:మహాత్మా గాంధీ గ్రామిణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని,
పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారు లు అధ్వానంగా తయారయ్యాయని ,రాష్ట్రం లో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకు పోతుం దని వైయస్ షర్మిల తెలియజేశారు.పై

# మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల

సిద్ధిపేట,ఫిబ్రవరి 7
:పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.



## రెపో.. లేదు మార్పు

ముంబై: బ్యాంకు రుణాలకు ప్రామాణికమైన రెపో రేటును యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. దాంతో గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం లేకుండా పోయింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో భాగంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన మూడు రోజుల పాటు సమావేశమైన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) రెపో రేటును 5.25 శాతంగానే కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. అంతేకాదు, పరపతి విధానంపై తటస్థ వైఖరిని కూడా కొనసాగించాలని ఎంపీసీ నిర్ణయించింది. తద్వారా కమిటీ వడ్డీ రేట్లు మరికొంత కాలం కనిష్ఠ స్థాయిలోనే కొనసాగనున్నాయని సంకేతాలిచ్చింది.వాణిజ్య ఒప్పందాలతో ఆర్థికానికి ఊతం: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టాక ఆర్‌బీఐ నిర్వహించిన మొదటి పరపతి సమీక్ష ఇది. అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో వాణిజ్య ఒప్పందాలు కుదిరిన తర్వాత జరిగిన తొలి సమీక్ష కూడా. అంతర్జాతీయ ప్రతికూలతలు మరింత పెరిగినప్పటికీ, అమెరికా, ఈయూతో వాణిజ్య ఒప్పందాలు కుదరడం మన ఆర్థిక వ్యవస్థకు సానుకూలంగా పరిణమించనుందని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా అన్నారు.క్యూ1, క్యూ2 వృద్ధి అంచనాలు పెంపు: జీఎ?సటీ రేట్ల తగ్గింపు, పంట దిగుబడి భారీగా పెరగడంతో పాటు అమెరికా, ఈయూతో వాణిజ్య ఒప్పందాలు కుదరిన నేపథ్యంలో ఆర్‌బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో మొదటి త్రైమాసికం (క్యూ1) జీడీపీ వృద్ధి అంచనాను 6.7 శాతం నుంచి 6.9 శాతానికి పెంచింది.

# భారీగా పెరిగిన బంగారం ధర. ఈ రోజు ఎంతంటే..




భారతీయులకు బంగారం(+శీశ్రీꠂ) అంటే ఎంతో ఇష్టం. ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే ఎంతో ఆసక్తి. ఈ క్రమంలో బంగారం ధరలకు సంబంధించిన అప్ డేట్ కోసం ఎదురు చూస్తుంటారు. ఇటీవల స్వల్పంగా తగ్గిన గోల్డ్ రేట్లు.. ఇవాళ భారీగా పెరిగాయి. దీంతో మరోసారి ఈ రెండు లోహాల ధరలు నింగి వైపు చూస్తున్నాయి
మునగాకు సూప్ ఎలా చేయాలో తెలుసా?
కొంపముంచిన రీల్స్ పిచ్చి.. మూతి కాలిపోయిందిగా..
పట్టాలు తప్పిన చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలు
హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. ఉమెన్ హాస్టల్లో చెలరేగిన మంట
కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట
టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు..
పయ్యావుల షాకింగ్ కామెంట్స
మీరు నిశితంగా పరిశీలించగలరా..
ఈ ఫొటోల్లోని మూడు తేడాలను 59
ఎఅడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి.. వెలుగులోకి సంచలన
3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనుకుంటే..
నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి.. సుప
హనీమూన్ మర్డర్ 2.0.. ప్రియుడితో కలిసి భర్త హత్య..
ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం..
రాజ్యసభలో హోరాహోరీ..
గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్
మునగాకు సూప్ ఎలా చేయాలో తెలుసా?
కొంపముంచిన రీల్స్ పిచ్చి.. మూతి కాలిపోయిందిగా..
పట్టాలు తప్పిన చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలు
హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. ఉమెన్ హాస్టల్లో చెలరేగిన మంట
కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట
టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు..
పయ్యావుల షాకింగ్ కామెంట్స
మీరు నిశితంగా పరిశీలించగలరా..
ఈ ఫొటోల్లోని మూడు తేడాలను 59
అడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి.. వెలుగులోకి సంచలన
3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనుకుంటే..
నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి.. సుప
హనీమూన్ మర్డర్ 2.0.. ప్రియుడితో కలిసి భర్త హత్య..
ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం..
రాజ్యసభలో హోరాహోరీ..
గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్ఇవాళ (ఫిబ్రవరి 7న) ఉదయం 11:00 గంటల

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

## ఎల్ఐసీ లాభం రూ.12,958 కోట్లు

న్యూఢిల్లీ: భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ).. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికం (క్యూ3)లో **రూ.12,958** కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన **రూ.11,056** కోట్లతో పోల్చితే లాభం 17% పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో ఎల్ఐసీ ప్రీమియం ఆదాయం **రూ.1,06,891** కోట్ల నుంచి **రూ.1,25,613** కోట్లకు పెరిగింది. కాగా సంస్థ ఆర్జించిన మొత్తం ఆదాయం **రూ.2,33,984** కోట్లు గా ఉంది. అలాగే సంస్థ తమ ఏజెంట్లకు **రూ.6,011** కోట్లు కమీషన్‌గా చెల్లించింది. కొత్త ప్రీమియం ఆదాయం **రూ.10,605** కోట్లుగా ఉంది. కాగా బీమా మార్కెట్లో ఎల్ఐసీ వాటా డిసెంబరు చివరి నాటికి **57.07%** ఉంది.

## అజీర్తి, మలబద్ధకం..
### అన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే.. ఇలా చేయండి..!



జీవన విధానం కారణంగా మనలో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం, ఉబ్బరం, ఆకలి లేకపోవడం వంటి వివిధ జీర్ణ సమస్యలతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. క్రమరహిత భోజనం, ఫైబర్ లేని ఆహారం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి వివిధ కారణాల వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యల బారి నుండి బయటపడడానికి చాలా మంది మందులను కూడా వాడుతున్నారు. పెద్ద వారితో పాటు పిల్లలు, యువత కూడా మందులను వాడే పరిస్థితి నెలకొంది. అయితే ఈ జీర్ణ సమస్యలను తగ్గించుకోవడానికి మందులు వాడాల్సిన పని లేదని మన జీవనశైలిలో మార్పులు చేసుకుంటే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల మందులు వాడాల్సిన అవసరం లేకుండానే జీర్ణ సమస్యలు తగ్గుతాయని అలాగే భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటాయని వారు చెబుతున్నారు. జీర్ణసమస్యల నుండి బయటపడడానికి మన జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

డిజిటల్ తెరల వాడకం..

గ్యాస్, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే రోజూ నిర్ణీత సమయానికి భోజనం చేయాలి. ఎప్పుడు పడితే అప్పుడు భోజనం చేయడం వల్ల గ్యాస్ సమస్య పెరుగుతుంది. మనం రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల శరీర అంతర్గత గడియారం జీర్ణ ఎంజైమ్ లను సరైన సమయానికి విడుదల చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

అలాగే తినేటప్పుడు టీవీ, సెల్‌ఫోన్ వంటి వాటిని చూడకూడదు. డిజిటల్ స్క్రీన్ లను చూడడం వల్ల మెదడు దృష్టి సరిగ్గా ఉండదు. దీంతో పేగులకు సంకేతాలు సరిగ్గా వెళ్లక ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక తినేటప్పుడు మన దృష్టి అంతా మన భోజనంపై ఉండేలా చూసుకోవాలి.

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..?

## అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

దయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహరాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. దయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. దయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




అవకాడో, బెర్రీ పండ్లు..

దయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక దయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా







ఉంటాయి. అదే విధంగా దయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

# సిద్ధూ జొన్నల గడ్డ కొత్త చిత్రం




డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ

టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.


# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా

వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ

పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ -సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.




# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'

## ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి



శివాజీ – లయ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది.




# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ

అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం.ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో దోమల బాధ

సెటైరికల్‌గా కార్తికేయ వీడియో విడుదల

హైదరాబాద్ నగరంలో దోమల ఉధృతి ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం




ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో ఇదే విషయాన్ని సెటైరికల్‌గా తెలియజేశాడు రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ. ప్రస్తుతం కార్తికేయ ఒక సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. అర్ధరాత్రి జరుగుతున్న ఈ షూటింగ్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో యూనిట్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను వ్యంగ్యంగా చూపిస్తూ కార్తికేయ ఒక వీడియోను చిత్రీకరించారు. షూటింగ్ లైట్ల వెలుతురులో దోమలు గుంపులు గుంపులుగా తిరుగుతున్న దృశ్యాలను ఆయన కెమెరాలో బంధించారు. 'హైదరాబాద్ దోమలు మామూలుగా లేవు.. షూటింగ్ చేయడం కూడా కష్టమైపోతోంది' అనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ఈ వీడియో చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

రాజమౌళి గారి సినిమాలో గ్రాఫిక్స్ లాగా ఈ దోమలు ఏంటి ఇంత భయంకరంగా ఉన్నాయి?' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు హైదరాబాద్ మున్సిపల్ అధికారులను, ప్రభుత్వాని ట్యాగ్ చేస్తున్నారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com